## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 04 ఆదివారం, జూలై 28, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## సీఎం మందబలంతో సభను తప్పుదోవ పట్టించారు

**ప్రధాన ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా వాయిదా వేసుకుని పారిపోయారు: హరీశ్**

హైదరాబాద్: కాంగ్రెస్ సర్కారు మందబలంతో శాసనసభను తప్పుదోవ పట్టించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా సభను వాయిదా వేసుకుని పారిపోయిందని వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మీడియా పాయింట్ వద్ద హరీశ్ మాట్లా డారు. "కేంద్ర ప్రభుత్వం గతంలో ఉదయ్ పథకం ద్వారా రాష్ట్రం మీద బలవంతంగా రూ.9 వేల కోట్ల భారాన్ని రుద్దింది. ఇదే విషయాన్ని నేను సభలో చెప్తే.. సీఎం మాత్రం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. 2017 నాటి నోట్‌లోని అంశాలను చదివి వినిపించారు. అందులో వ్యవసాయ బోరుబావుల వద్ద ఉన్న మీటర్లకు బదులు స్మార్ట్ మీటర్లు పెట్టాలనే అంశం తప్పు.. కొత్తగా మీటర్లు

(మిగతా 2వ పేజీలో)

# మరో ఐదేళ్లుంటే.. హైటెక్ సిటీనీ అమ్మేసేవారు

ఎన్నికల్లో ఓడతారని తెలిసే.. ఓఆర్ఆర్ ప్రైవేటుకు

అసెంబ్లీ సమావేశాల తరువాత ఇందిరమ్మ ఇళ్ల జాబితా


త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, జూలై 27 : గత పదేళ్లలో రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, స్వప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును, ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆరోపించారు. మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే హైటెక్ సిటీని కూడా అమ్మేసేదని అన్నారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు తర్వాత కూడా ఆ పార్టీకి బుద్ధి రాలేదన్నారు. శనివారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. "తెలంగాణ ఆవిర్భావం తరువాత మాత్రమే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని గత ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటు. అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రోరైలు, ఓఆర్ఆర్, హైటెక్ సిటీతో పాటు అనేక కీలక ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినవే. మా పాలనలో రాష్ట్రంలో భారీగా ఆస్తులు కూడబెడితే.. గత ప్రభుత్వం అమ్ముకుంది. ఎన్నికల్లో ఎలాగూ ఓడిపోతామని ఊహించే.. ఖజానాకు కీలకమైన ఓఆర్ఆర్‌ను ప్రైవేటు సంస్థలకు 30 ఏళ్ల లీజుకు కట్టబెట్టింది" అని భట్టివిక్రమార్క ధ్వజమెత్తారు. దీనిపై విచారణ జరిపిస్తామని, అవసరమైతే లీజు రద్దు చేసేందుకూ వెనుకాడబోమని అన్నారు. 2014కి ముందు

(మిగతా 2వ పేజీలో)





## రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..

**ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్రపతి భవన్**

**ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్రకు..**

**జిష్ణు దేవ్.. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి**

**బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ సేవలు**

**రాజకుటుంబ నేపథ్యం.. అయోధ్య ఉద్యమంలో పాత్ర**

**దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు**

న్యూఢిల్లీ, జూలై 27: తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఈయన.. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018-23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర

(మిగతా 2వ పేజీలో)

# పదేళ్లలో ఏపీ అగ్రగామి

అభివృద్ధికి అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలం

పీ-4 విధానం అమలుతో పేదరిక నిర్మూలన సాధ్యం

నదుల అనుసంధానంపై రోడ్‌మ్యాప్ రూపొందించాలి

అధిక జనాభా దేశ బలహీనత కాదు.. అదే మన బలం

మన దేశానికి ఉన్న అతిపెద్ద వనరు యువత

నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో



## హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మొగ్గు

న్యూఢిల్లీ, జూలై 27 : ఈ ఏడాదిలో జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే విజయావకాశాలున్నాయని పీపుల్స్ పల్స్ మూడ్ సర్వే వెల్లడించింది. మొత్తం 90 స్థానాల్లో.. 44% ఓట్లతో కాంగ్రెస్ 43-48 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని ఆ సర్వే తెలిపింది. బీజేపీ 41శాతం ఓట్లతో 34-39 స్థానాలకే పరిమితమవుతుందని, ఇతరులు 3-8 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే సీఎంగా కాంగ్రెస్ నేత భూపేందర్‌సింగ్ వైపు 40% మంది, సిటింగ్ బీజేపీ సీఎం సైనీ వైపు 30% మంది మద్దతు ఉందని వివరించింది.



2లో

## దివ్యాంగులను సమానత్వంతో చూడాలి

:: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

# జలదిగ్బంధంలో భద్రాద్రి ఏజెన్సీ

34 గ్రామాలకు నిలిచిన రాకపోకలు..

భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక

53.4 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవాహం

శ్రీశైలానికి 4.12 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో

రెండు రోజుల్లో నిండనున్న జలాశయం



గోదావరికి వరద పోటెత్తడంతో భద్రాచలం ఏజెన్సీ జల దిగ్బంధంలో చిక్కుకుంది. శనివారం సాయంత్రం 4.16 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరుకోవడంతో ఆర్డీవో దామోదర్‌రావు మూడో(తుది) ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఆరు గంటలకు గోదావరి నీటి మట్టం 53.4 అడుగులకు చేరింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక మండలాల్లోని

(మిగతా 2వ పేజీలో)

# సీఎం మందబలంతో సభను తప్పుదోవ పట్టించారు

పెట్టాలనే ప్రస్తావన లేదు. కానీ 2021 జూన్‌లో ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడి 0.5% అదనపు అప్పు తీసుకునే రాష్ట్రాలు మీటర్లు పెట్టాలని కేంద్రం నిబంధన పెట్టింది. దానికి మేం ఒప్పుకోలేదు. రైతుల ప్రయోజనాల కోసం రూ.30వేల కోట్లు వదులు కున్నాం. సీఎం రేవంత్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్లు పెట్టే కుట్రను అమలు చేస్తున్నారేమోనని అను మానంగా ఉంది" అని హరీశ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..

బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్య తలు నిర్వర్తించారు. కాగా, తెలంగాణతో పాటు దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ శనివారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మరో మూడు రాష్ట్రాల గవర్నర్లను వేరే రాష్ట్రాలకు బదిలీ చేశారు. హరిబాబు కిషన్‌రావ్ బాగ్డే (రాజస్థాన్), ఓం ప్రకాశ్ మాథుర్ (సిక్కిం), సంతోష్ కుమార్ గాంగ్వార్ (జార?ండ్), రమెన్ దేఖా (ఛత్తీసగఢ్), సీహెచ్ విజయశంకర్ (మేఘాలయ)లను గవర్నర్లుగా నియమించింది. కాగా, ప్రస్తుతం జార?ండ్ గవర్నర్‌గా తెలంగాణ అదనపు బాధ్యతలతో ఉన్న సీపీ రాధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా పంపారు. అసోం గవర్నర్ గులాబ్ చంద్ కతారియాను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. సిక్కిం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను అసోం గవర్నర్‌గా పంపుతూ.. మణిపూర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

# దివ్యాంగులను సమానత్వంతో చూడాలి : సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

బెంగళూరు, జూలై 27 : దివ్యాంగులను సమానత్వంతో చూసేలా సమాజంలోమార్పు రావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి అమలు కావడం ముఖ్యమని అన్నారు. బెంగళూరులో రాష్ట్ర ప్రభుత్వం, రామయ్య లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫంక్షన్ ఆఫ్ ఇండియా యాక్సెస్ ఎబిలిటీ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ఒక న్యాయమూర్తిగా కాకుండా దివ్యాంగ బాలికల తండ్రిగా ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. దివ్యాంగుల బాధలు, సవాళ్లు తనకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. ప్రజలు దివ్యాంగులను చూసే దృష్టి మారాలని అన్నారు. వారు ఏదైనా సాధించేలా అవకాశాలను మనం కల్పించాలని అన్నారు. తాను తన కుమార్తెలతో ఎంతో నేర్చుకున్నానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల విజయగాథలను సినిమాలలో చూపి వారిలో చైతన్యం తీసుకొస్తున్నారని, ఆ ప్రక్రియ కొనసాగాలని అన్నారు. చట్టాలు కూడా వారికి అనుకూలంగా పనిచేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ అంజారియా మాట్లాడుతూ, తమ పరిధిలో 800 మంది దివ్యాంగులు పని చేస్తున్నారని, వారికి పని చేసే విధానంలో శిక్షణలు ఇచ్చామని, సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.



# పాక్ 'బ్యాట్' దళం దాడిలో భారత జవాను మృతి

శ్రీనగర్, జూలై 27: పాకిస్థాన్ ప్రత్యేక సైన్యంతోపాటు ఉగ్రవాదులతో కూడిన 'బోర్డర్ యాక్షన్ టీమ్' (బ్యాట్ దళం) భారత ఆర్మీ పోస్టుపై చేసిన అకస్మాత్తు దాడిలో ఓ జవాను మృతి చెందగా, కెప్టెన్ సహా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. జమ్మూకశ్మీర్ కుప్వారా జిల్లాలోని కామకారి సెక్టర్ వద్ద శనివారం ఈ దాడి జరిగింది. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న ఆర్మీ పోస్టుపై బ్యాట్ దళం ఒక్కసారిగా గ్రేనేడ్‌తో దాడి చేసి కాల్పులు జరిపింది. ఈ దాడిలో కెప్టెన్ సహా ఐదుగురు జవాన్లు గాయపడగా వారిని ఆర్మీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఓ జవాను ప్రాణాలు విడిచాడని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. బ్యాట్ దళం చేసిన దాడికి ప్రతిగా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ఓ పాక్ చొరబాటుదారుడు మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. మరోవైపు భారత్- పాక్ సరిహద్దు వెంబడి ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతను పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఒడిసాలోని మల్కాంగిరి నుంచి జమ్మూకశ్మీర్‌లోని కిశ్వార్, కథువా, రియాసీ వెంబడి సరిహద్దుల్లోకి 2వేల మంది సరిహద్దు భద్రతా దళ సిబ్బందిని మోహరిస్తున్నట్లు పేర్కొంది.



# అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు.. ఐఎస్ఐ భారీ కుట్ర!

జమ్మూ: పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు పొంచి ఉందా. అంటే అవుననే అంటున్నాయి నిఘా వర్గాలు. పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు శుక్రవారం సమాచారం అందింది. ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా సహకారంతో ఐఎస్ఐ ఈ కుట్రకు తెరతీసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్ వేసినట్లు దర్యాప్తులో తేలింది. పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు ఐఎస్ఐ ప్రణాళిక రచించినట్లు సదరు వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. పంజాబ్ గ్యాంగ్‌స్టర్‌లు, రాడికల్ గ్రూపులు ఈ దాడి కోసం ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు అధికారులు చెబుతున్నారు.

# మరో ఐదేళ్లుంటే.. హైటెక్ సిటీనీ అమ్మేసేవారు

హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న చెరువులన్నీ గత పదేళ్లలో కబ్జాకు గురయ్యాయన్నారు. ఆక్రమణలపై వివరాలు సేకరిస్తున్నామని, అన్నిటిపైనా విచారణ జరిపిస్తామని, బాధ్యులను వదలబోమని స్పష్టం చేశారు.



**పదేళ్లలో వాగ్దానాల అమలు ఎక్కడ.?**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీ భ్రమలు లేవని భట్టివిక్రమార్క అన్నారు. ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చేందుకు వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని, తెలిపారు. పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పూర్తి చేయకుండా గాలికి వదిలేసిందన్నారు. దళితుడికి ముఖ్యమంత్రి పదవి, దళిత కుటుంబానికి మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్యాసంస్థలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి ఉంటే ఆ వర్గాల ప్రజల జీవితాలు ఎప్పుడో మారిపోయేవన్నారు. ఇందిరా క్రాంతి పథకాన్ని పట్టించుకోలేదని, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున వడ్డీలేని రుణాలు ఇవ్వాలని, ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఇప్పించాలని ముందుకెళుతోందని చెప్పారు. నాలుగు నెలల్లోనే 32,410 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని, మరో 35 వేల ఉద్యోగాలకు పోటీ పరీక్షలు నిర్వహించడానికి ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాటప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని, భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు బడ్జెట్లో ప్రతిపాదించామని పేర్కొన్నారు.

**మరో 20 ఏళ్లు అధికారం మాదే..**

తాము ఐదేళ్లు ఆషామాషీగా అధికారంలో ఉండడానికి రాలేదని, ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ మరో 20 ఏళ్లపాటు అధికారంలో ఉంటామని డిప్యూటీ సీఎం అన్నారు. ఐటీఐలను టాటా సంస్థతో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌గా మారుస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలవబోతోందని చెప్పారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నామన్నారు. ఒకటి నుంచి మూడు తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో, నాలుగు నుంచి ఆ పైస్థాయి తరగతుల విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం బోధనలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలా కాకుండా ఇప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సచివాలయంలోనే ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు పనిచేస్తున్నారని, ప్రతీ శాఖపై సమీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను తయారుచేసి ఇన్‌చార్జి మంత్రులకు అప్పగిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇకపై అలా జరగకూడదనే రైతు భరోసా అంశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లామని చెప్పారు.

**గత బడ్జెట్లన్నీ అంకెల గారడీలే..**

బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు ప్రవేశపెట్టిన బడ్జెట్లన్నీ వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నవేనని భట్టివిక్రమార్క అన్నారు. తాము బీఆర్ఎస్ పెట్టిన బడ్జెట్ కన్నా రూ.600 కోట్లు మాత్రమే అదనంగా పేర్కొన్నామని తెలిపారు. గతంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం నుంచి సరైన నిధులు రాష్ట్రానికి రాలేదని చెప్పారు. తాము రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా నిధులు ఇస్తామని, కేంద్రం నుంచి తీసుకురావాల్సిన నిధులు సాధిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకి రూ.600 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెడితే తాము చెల్లించామన్నారు. ఆసరా పింఛన్ల నిధులను ప్రతినెలా విడుదల చేస్తున్నామని తెలిపారు. టాక్స్ రెవెన్యూ విషయంలో 35 వేల కోట్లు రాబడులు ఎట్లా తెస్తారన్న ఆందోళన అవసరం లేదని, రాబడులు ఎలా తెచ్చుకోవాలో మాకు తెలుసునని వ్యాఖ్యానించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం పౌరసరఫరాల శాఖలో రూ.500 కోట్ల బకాయిలను వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు ఎఫ్‌సీఐలో పెండింగ్‌లో ఉన్న రూ.3561 కోట్లను రాబట్టుకున్నామని చెప్పారు. 25 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తుదారుల నుంచి అప్లికేషన్ ఫీజు తీసుకుని వాడుకుని.. ఏ నిర్ణయమూ తీసుకోకుండా గాలికి వదిలేశారని ఆరోపించారు.

**త్వరలో రేషన్‌కార్డుల పంపిణీ..**

మార్గదర్శకాలు తయారు కాగానే త్వరలోనే రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. చార్మినార్ పాదచారుల ప్రాజెక్టును తప్పకుండా పూర్తిచేస్తామని, మూసీ నదిని అభివృద్ధి చేసి హైదరాబాద్ నగరం అంటే ఏంటో ప్రపంచానికి చూపిస్తామని చెప్పారు. మైనారిటీలకు రూ.3 వేల కోట్లు కేటాయించి హిందువులను విస్మరించారంటూ కొందరు నేతలు విధంగా మతవైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేయడం తగదన్నారు. వారిని ఈ ప్రభుత్వం క్షమించదన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.100 కోట్లు, బోనాలకు రూ.25 కోట్ల రూపాయలు ఇచ్చామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని స్పష్టం చేశారు. ఈ సమయంలో.. భట్టివిక్రమార్క ప్రసగంగానికి బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటంతో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. "కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై చర్చకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు ఎందుకు రావడం లేదని తాము ప్రశ్నిస్తే.. ఆయన సభకు రారు. మేమే వస్తామని హరీశ్‌రావు, కేటీఆర్ బదులిచ్చారు. దీంతో వాళ్లిద్దరు కలిసి తన పదవికి ఎసరు తెస్తారేమోనని కేసీఆర్ ఆందోళన చెందినట్లున్నారు. అందుకే మరుసటి రోజు అందరికంటే ముందే వచ్చి సభలో కూర్చున్నారు" అని సీఎం వ్యాఖ్యానించారు. దీనిపై సభలో దుమారం రేగింది.

# పదేళ్లలో ఏపీ అగ్రగామి

న్యూఢిల్లీ, జూలై 27 :రానున్న పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జల వనరులు, ఖనిజ వనరులు, సువిశాలమైన కోస్తా తీరం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సారవంతమైన భూమి వంటి అభివృద్ధికి అవసరమైన వనరులు ఏపీలో పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో అందరికంటే ముందు చంద్రబాబు మాట్లాడారు. దాదాపు ఏడు నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో గత కొంతకాలంగా తాను చేస్తున్న వినూత్న ప్రతిపాదన పీ-4 గురించి చంద్రబాబు ప్రస్తావించారు. దీన్ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని కోరినప్పుడు సమావేశంలో సానుకూల ప్రతిస్పందన లభించింది. ఇప్పటి వరకూ అమలు చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ) వల్ల వచ్చే లాభాలేమిటో దేశానికి తెలుసని, కానీ ఇందులో ప్రజల భాగస్వామ్యం ఉండేలా నాలుగో 'పీ' కూడా చేరితేనే పేదరిక నిర్మూలన సాధ్యమని వివరించారు. ప్రధాని మోదీ ప్రతిపాదించిన సున్నా పేదరికం లక్ష్యాన్ని సాధించాలంటే పీ-4 అమలు చేయాలని తెలిపారు. సాంకేతికతను పేదల అభ్యున్నతికి ఉపయోగిస్తే అద్భుత ఫలితాలు ఉంటాయని చెప్పారు. నదుల అనుసంధానానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గతంలో స్వర్ణ చతుర్భుజి ద్వారా రహదారుల అనుసంధానం చేసి ఫలితాలు సాధించామని, ఇప్పుడు నదుల అనుసంధానం దేశానికి చారిత్రక అవసరమని స్పష్టం చేశారు. నదుల అనుసంధానంపై జాతీయ స్థాయిలో రోడ్‌మ్యాపను రూపొందించాలని సూచించారు. పట్టిసీమ ద్వారా నదుల అనుసంధానం ఫలితాలను ఏపీ అనుభవిస్తోందని చంద్రబాబు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా వైద్య సదుపాయాలు అందించాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. అధిక జనాభా దేశ బలహీనత కాదని, బలమని తెలిపారు. యువత మన దేశానికున్న అతిపెద్ద వనరుగా అభివర్ణించారు. యువతను సరిగ్గా వినియోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీ సాధించడం ఏమంత కష్టం కాదని, మన దేశ సంపదను సక్రమంగా వినియోగించుకుంటే 50 ట్రిలియన్ డాలర్ల జీడీపీని సాధించడం అసాధ్యం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. నీతిఆయోగ్ సమావేశం అనంతరం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సమావేశంలో దాదాపు పది అంశాలు ప్రస్తావించానని, ఏపీలో ఉన్న అవకాశాలను వివరించానని చెప్పారు. పోలవరం, అమరావతికి తోడ్పాటు అందిస్తునందుకు, విభజన హామీలను త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు కేంద్రానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




**మీలా జగన్ ఎప్పుడూ మాట్లాడలేదు: వేమిరెడ్డి**

శనివారం రాత్రి ఎంపీలతో చంద్రబాబు విందు సమావేశం సరదాగా, ఛలోక్తుల మధ్య సాగింది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో తామెప్పుడూ ఈ విధంగా కలసి కూర్చొని భోజనం చేయలేదని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జగన్‌ను కలుసుకోవడమే కష్టంగా ఉండేదని చెప్పారు. "మీరు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ మీతో కూర్చుని భోజనం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మీరు మా నియోజకవర్గం గురించి, పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాల గురించి అడగడం మాకెంతో ప్రోత్సాహకరంగా ఉంది' అని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు స్పందిస్తూ... 'ఢిల్లీ అంటే నాకు మీరే కదా, ఇక్కడ మీరే రాష్ట్రానికి కళ్లూ, చెవులు' అని అన్నారు. ప్రతి ఎంపీతోనూ ఆయన పార్లమెంట్ సమావేశాల గురించి చర్చించారు. ఎంపీలు అందరూ అల్పాహారం తీసుకోవడం చూసి.. 'డైటింగ్ చేస్తున్నారా?' అని ఛలోక్తి విసిరారు. 'ఇదీ మంచిదే.. తక్కువ తినాలి.. ఎక్కువ పనిచేయాలి' అని నవ్వుతూ అన్నారు. రాష్ట్రంలోని అన్ని విమానాశ్రయాలు అధునాతనంగా అభివృద్ధి జరిగేలా చూడాలని తన పక్కనే కూర్చున్న పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకి చంద్రబాబు సూచించారు.

# జలదిగ్బంధంలో భద్రాద్రి ఏజెన్సీ

34 గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. భద్రాచలం-వాజేడు, భద్రాచలం-కూనవరం, భద్రాచలం-చర్ల మార్గంలో పలు ప్రాంతాల్లో రహదారులపై గోదావరి వరద ప్రవహిస్తోంది. దీంతో భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలోని అశోక నగర్ కొత్తకాలనీ, ఏఎంసీ కాలనీలు నీట మునిగాయి. మొత్తం 94 కుటుంబాలకు చెందిన 306 మందిని పునరావాస కేంద్రాలకు చేర్చారు. భద్రాద్రి సరిహద్దున ఉన్న ఏపీలోని ఎటపాక పెద్దవాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఆ నీరు ఈ కాలనీల్లోకి వచ్చింది. రెండు రోజులుగా చర్ల మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో మండలం జలదిగ్బంధంలో చిక్కుకుంది. గోదావరి వరద రోడ్లపైకి చేరడంతో భద్రాచలం, వెంకటాపురం, చర్ల మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అటవీ ప్రాంతాల్లో వాగులు పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా, గోదావరి నీటిమట్టం 75 అడుగులకు చేరినా.. భద్రాచలంలోకి చుక్క నీరు రానివ్వకుండా చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. నూతనంగా చేపట్టిన 700 మీటర్ల కరకట్ట నిర్మాణాన్ని వచ్చే జూన్ నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. శనివారం భద్రాచలంలోని ముంపు ప్రాంతాలను, నూతనంగా నిర్మిస్తున్న కరకట్టను ఆయన పరిశీలించారు.

**పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు..**

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏజెన్సీ మండలాల్లో వాగులు ఉప్పొంగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కలెక్టర్, ఎస్పీ క్షేత్రస్థాయిలో పర్యటించి డీఆర్ఎస్ బృందాలను సిద్ధం చేశారు. జిల్లాలో 4.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. వెంకటాపురంలో6.3 సెం.మీ.. తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట మండలాల్లో 5సెం.మీ.కు పైగా వర్షపాతం నమోదైంది. వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం మహోగ్ర రూపం దాల్చింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పది రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ముసురు వాన పడుతోంది.

**శ్రీశైలానికి భారీ వరద..**

కృష్ణా నదికి ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు రెండు రోజుల్లో నిండే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. శనివారం జలాశయానికి 4.12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. జలవిద్యుత్ ఉత్పాదన చేసి 74,258 క్యూసెక్కులను వదిలిపెట్టారు. ప్రాజెక్టు సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 127.6 టీఎంసీల నీరు ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ నుంచి 2వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మిడ్‌మానేరు జలాశయానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 12,600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి శనివారం ఉదయం నుంచి వరద పెరుగుతూ వచ్చి సాయంత్రం కాస్త తగ్గుముఖం పట్టింది. ప్రాజెక్టు నీటి మట్టం 17.3 టీఎంసీలకు చేరుకోవడంతో ఎల్లంపల్లి హెడ్ రెగ్యులేటరీ గేట్లు ఎత్తి.. నీటిని పెద్దపల్లి జిల్లా నంది మేడారంలోని నంది పంప్‌హౌసలోకి వదిలారు. మొదట ఒక మోటారును ఆన్ చేసిన అధికారులు సాయంత్రం ఐదు గంటల వరకు నాలుగు మోటార్లు ఆన్ చేశారు. 12,600 క్యూసెక్కుల నీటిని నంది మేడారం రిజర్వాయర్‌లో ఎత్తిపోసి అక్కడి నుంచి టన్నెల్ ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గాయత్రి పంప్‌హౌసకు తరలిస్తున్నారు. అక్కడ మోటార్లు ఆన్ చేసి మిడ్ మానేరుకు నీటిని పంపిస్తున్నారు. ఎల్లంపల్లికి 12,931 క్యూసెక్కుల వరద వస్తోంది.





## మహాత్మ జ్యోతిబాపూలే సమస్యలు పరిష్కరించండి

జనసముద్రం ప్రతినిధి, దాసరి శ్రీనివాస్, జులై 27, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాల వెనుకబడే ఉంటుందనిమహాత్మ జ్యోతిబాపూలే సమస్యలు పరిష్కరించాలని10 ఎకరాల స్థలం కేటాయించాలని గత కోన్ని సంవత్సరాలుగా అధికారుల ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నామని చదువులో విద్యార్థులు జిల్లాలో ముందంజలో ఉన్నా కూడా సొంత భవనం నోచుకోలేని పరిస్థితిలో ఉన్నామని శనివారం రోజున పాఠశాలలో ఏర్పాటుచేసిన పేరెంట్స్ మీటింగ్లో విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 566 మంది విద్యార్థినిలు ఉండగా ఒక బోర్ వేల్ సరిపోవడం లేదని వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు చేపట్టాలని, పాఠశాలకు వచ్చే దారిలో ఒక ఇంటి అతను సీసీ రోడ్డుపై బాత్రూం నీళ్లు వదులుతున్నాడని ఆ నీటిపై నడుచుకుంటూ తల్లిదండ్రులు ఎలా రావాలని అన్నారు.2017 లో అద్దె భవనంలో మొదలైన ఈ పాఠశాలకు ఎన్నిసార్లు సొంత స్థలం కొరకు వినతి పత్రాలు అందజేసిన అవి చెత్త బుట్టలకే పరిమితం అయ్యాయని అన్నారు. ఇంతమంది విద్యార్థులకు సరిపడా ఏదైనా తాత్కాలిక భవనం ఉంటే మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి,టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట లో ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్.



(జనసముద్రం న్యూస్ ప్రతినిధి //కరీంనగర్ జిల్లా//జమ్మికుంట)వృక్షాలు మానవ మనుగడకు జీవాధారం. కావున చెట్లను నాటండి వాటిని సంరక్షించి సమస్త జీవకోటి మనుగడకు జీవం పోయండి అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాలలో వృక్షరోపణ సప్తాహ కార్యక్రమం లో భాగంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అంటూ చెట్లను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడి కందుల సుదర్శన్ గారు తెలిపినారు. అలాగే శనివారం రోజు పాఠశాల పూర్వ విద్యార్థి మరియు పూర్వ కార్యదర్శిశ్రీ శీల జయప్రకాష్ జన్మదిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఆవాల రాజిరెడ్డి , కేతిపల్లి మాధవ రెడ్డి , బాదం రమేష్ ,చందు పాల్గొన్నారు



## అనారోగ్యంతో వ్యక్తి మృతి

ఎల్కతుర్తి జులై 27: జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కుక్క ముడి రాజయ్య వర్షం కారణంగా అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అలాగే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసిన చైర్మన్

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధిబీపట్టణ పురపాలక సంఘం పరిధిలో గల 28వ. వార్డు నందు ఈ రోజు మొక్కలు నాటడం ఇంటింటికి పూల మొక్కలను చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది. ఆ తదుపురి అదే వార్డులో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పూల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు అందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా మొక్కలు నాటు కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి తమ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటీ సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీ కైరంకొండ వెంకటేష్ , మెప్మా మహిళలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:)రాష్ట్ర బడ్జెట్ వైఫల్యాలపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరీంనగర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆదాయానికి, వ్యయానికి పొంతన లేని రాష్ట్ర బడ్జెట్ అని పేర్కొన్నారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరదీసిందన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతోందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని అన్నారు.ఆరు గ్యారంటీలైన మహిళలకు రెండు వేల ఐదువందలు నిరుద్యోగులకు నాలుగు వేలు , నాలుగు వేల ఆసరా పెన్షన్, తులం బంగారం ఊసేది?అని ప్రశ్నించారు. ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డులకు పైసలు నో బడ్జెట్ అని, కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్ లో నిధులెందుకు ప్రతిపాదించలేదన్నారు. అసెంబ్లీ బడ్జెట్, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు = గాడిద గుడ్డే అని విమర్శించారు. 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు = గాడిద గుడ్డే అని పేర్కొన్నారు. కేసీఆర్ బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని, 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బదనం చేసే కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫీకి 35 వేల కోట్ల రూపాయల అవసరమని మీరే చెప్పారు, బడ్జెట్ లో 15 వేల కోట్లే కేటాయిస్తారా? అని నిలదీశారు. రైతు భరోసాపై క్లారిటీ లేదు%ొ%ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము నష్టపోయిన రైతులకు న్యాయం చేయరా? అని బండి ప్రశ్నించారు. రాష్ట్రంలో 14 మంది నేతన్నలు ఆకలి మరణాలు జరిగినా పట్టించుకోరా? ఆటోడ్రైవర్లకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం ఇస్తారా%ొ% ఇవ్వరా? అని నిలదీశారు. 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 60 వేల ఉద్యోగాలిస్తున్నట్లు చెప్పడం పెద్ద జోక్ అని పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులనేది బోగస్ అని నిధులే కేటాయించకుండా కోటీశ్వరులను ఎట్లా చేస్తారు? అని ప్రశ్నించారు. లక్ష ఎకరాల్లో పామాయిల్ చెట్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ నిధుల్లో కేంద్ర వాటా ఉందా లేదా? అని ప్రశ్నించారు.విద్యకు 7 శాతం, ఆరోగ్య రంగానికి 4 శాతంలోపు కేటాయింపులు చేయడం సిగ్గు చేటు అన్నారు.52 శాతం బీసీ జనాభా సంక్షేమానికి 3.5 శాతం (9 వేల 200 కోట్లు) నిధులే ప్రతిపాదిస్తారా? అని నిలదీశారు. దళిత సంక్షేమంలో భారీ కోత విధించి దళితులకు అన్యాయం చేశారనీ ఆరోపించారు. గతేడాది కంటే ఈసారి ఎక్సైజ్ ద్వారా 6 వేల కోట్ల అదనపు ఆదాయంతో కేసీఆర్ కు ఇష్టమైన మద్యాన్ని ఏరులై పారించాలనుకుంటున్నారని బండి ఆరోపించారు. కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వేల కోట్ల నిధులు మురిగిపోయింది నిజం కాదా? అన్నారు. కేంద్రం నిధులిస్తున్న పథకాలకు ప్రధానమంత్రి ఫొటో పెట్టాలని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.నీతి అయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి దుమ్మా కొట్టడం దుర్మార్గం అని, కేసీఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు తప్పదనీ బండి హెచ్చరించారు. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం తెచ్చిపెడుతుందన్నారు. భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాల బలోపేతం లక్ష్యంగా నీతి అయోగ్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదు అని బండి ఆరోపించారు. పచ్చి అబద్దాలతో కేంద్రాన్ని బదనం చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన సీఎంకు ముఖం లేకనే నీతి అయోగ్ సమావేశానికి దుమ్మా కొట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని, పిల్లర్లు దెబ్బతిన్నాయని కేంద్ర కమిటీ స్పష్టం చేసింది కదా? అని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు అవకాశవాదులు అని పేర్కొన్నారు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే బీజేపీకి వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అన్నారు. అవకాశమొస్తే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం ఖాయం అని బండి





సంజయ్ ఆరోపించారు. లోలోపల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆలింగనం చేసుకుంటున్నారనీ, బయటకొచ్చి తిట్టుకుంటున్నారని బండి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతల వార్నింగులను జనం అసలు పట్టించుకోవడమే లేదని పేర్కొన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నాయన్నారు. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు హీరోల్లా కొట్లాడుతుంటే, తట్టుకోలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కైనయ్ అని బండి ఆరోపించారు. మూసీ రివర్ ఫ్రంట్ నిధులడిగిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదు? అని అన్నారు. కాళేశ్వరం ఆలయ సంప్రదాయాలు పాటిం చకుండా బీఆర్ఎస్ నేతలు గర్భగుడిలోకి వెళ్లడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ నాస్తికుడు అని, హిందూ సనాతన ధర్మాన్ని అవమానించేలా వ్యవహరిస్తున్నడు అని పేర్కొన్నారు. దేవుడిని అవమానించడం తప్ప బీఆర్ఎస్ నేతలు సాధించిందేమిటి? అని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తక్షణమే తెలంగాణ ప్రజలకు, భక్తులకు క్షమాపణ చెప్పాల్సిందే అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, రాష్ట్ర నాయకులు ఝాన్సీ రాణి, రమేష్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సివిల్ జడ్జి కోసం వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### చామల కిరణ్ కుమార్ రెడ్డి..

జనసముద్రం జిల్లా ప్రతినిధి :మునుగోడు నియోజకవర్గంలోనిచౌటుప్పల్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో కలిసి ముఖ్య మంత్రికి రిప్రజెంటేషన్ ఇచ్చిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా. చౌటుప్పల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వ నియమాలు, మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని.అన్ని శాఖల డివిజన్ కార్యాలయాలతో పాటు, రెవిన్యూ డివిజన్,మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి గారికి తెలిపిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి . యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రాన్ని మినహాయిస్తే ఏకైక రెవిన్యూ డివిజన్ గా చౌటుప్పల్ ప్రాంతం ఉన్నదని..అన్ని కోర్టులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యుడీషరీ పొజిషన్లో ఉన్నదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి గుర్తు చేసిన శాసనసభ్యులు వీటితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకి కావలసిన పెండింగ్ కేసులకు సంబంధించి చౌటుప్పల్ ప్రాంతంలోని ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.. వెంటనే లా సెక్రెటరీకి ఫోన్ చేసి పరిశీలించమని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . సీఎం కలిసిన వారిలో ,చౌటుప్పల్



బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను,కోశాధికారి పడమటి జైపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజులతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ చెందిన 40 మంది అడ్వకేట్ల అడ్డుకెట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

### అద్దె భవనాలకు కిటికీలు లేకుండా,...

### హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి.

### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు

జన సముద్రం న్యూస్,మిర్యాలగూడ, జులై 27 : మిర్యాలగూడ నియోజకవర్గంలో సొంత భవనాలు లేక హాస్టల్లో చదువుకునే పిల్లలకు సరైన సౌకర్యాలు లేక అనేకమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని, పట్టణంలో విశాలంగా ప్రభుత్వ భూములు ఉన్న ఎస్సీ, ఎస్టీలకు హాస్టళ్లను నిర్మించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు అన్నారు. కెవిపిఎస్ అధ్యయన యాత్రలో భాగంగా మిర్యాలగూడ లోని హాస్టళ్లను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ, మరియు గిరిజన ప్రాంతాల నుండి చదువుకోడానికి పట్టణ ప్రాంతానికి వస్తే హాస్టళ్లలో వసతులు సరిగా లేక అద్దె భవనాలకు కిటికీలు లేకుండా బాత్రుములు సరిపోక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు.ఆడపిల్లలకు సరైన సదుపాయాలు లేకుండా గత ప్రభుత్వాలు చేసిన, తల్లిదండ్రులను, ఊరును వదిలి ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వస్తే ఇక్కడ



ఉండడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అస్తవ్యవస్థలు పడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన ఆలోచించి సొంత భవనాలు నిర్మించాలని విద్యార్థిని, విద్యార్థులకు సరైన ఆహారం మరియు వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ నోటు పుస్తకాలు, దుస్తులు గవర్నమెంట్ నుంచి హాస్టళ్లకు వచ్చే మెటీరియల్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, విద్యార్థులు సావిత్రి, రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## దేశినిస్వప్నకోటి ఆధ్వర్యంలో 19వ వార్డులో పూల, పండ్ల మొక్కల పంపిణీ.

జనసముద్రం న్యూస్ // కరీంనగర్ జిల్లా// జమ్మికుంట// మున్సిపల్ పరిధిలోనీ కొత్తపల్లి ఏరియాలో 19 వార్డులో దేశిని స్వప్నకోటి వైస్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో పువ్వుల మొక్కలు ,పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి, అవి పెరిగి పెద్దవయ్యే వరకు కాపాడాలి ఆ చెట్లే మనకు ఆక్సిజన్ ఇచ్చి కాపాడతాయని ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్పి సుజన ,నాయకులు ఉడత వెంకటేష్, ఆడేపు దేవరాజ్, రామచంద్రం, వెంకటేశ్వర్లు, అలీ, రజియా, మైరు జాఫర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్డు

ఖానాపూర్ నియోజకవర్గం జూలై 27(జన సముద్రం న్యూస్)

ఉట్నూరు షాంపూర్ ఎక్స్ రోడ్ నుండి జైనురు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలతో ఈ రోడ్డు మార్గంగా అధ్వానంగా ఉంది అని ప్రజలు భావిస్తున్నారు గుంతలతో ఉండటంతో అటువైపు రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్లు స్థానికులు వా పోయారు ఈ రహదారిపై వెంటనే మరమ్మత్తు రోడ్డు మార్గాలు ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ రోడ్డు మార్గంగా మరీ ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పిల్లలకు బస్సులలో ప్రయాణించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది అంటూ వాపోతున్నారు ప్రభుత్వం దీన్ని పై వెంటనే స్పందించి రహదారిపై గుంతలు లేకుండా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్



## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జనసమూత్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:ఠతెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ,వి, వేణుగోపాల్ గారిని,జస్టిస్ కే సుజనా గారిని శనివారం రోజు ఉదయం ప్రెసిడెన్షియల్ సూట్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.యాదగిరిగుట్టలో నుతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ ,మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ,కోర్టు ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిథిగా విచ్చేసినసందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్టును ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.ఈ ఎంపీపీ శేఖర్ శ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ భరత్ గౌడ్ సైదాపురం మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి ఉపేందర్ గౌడ్ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం జులై 27, (జనసముద్రం న్యూస్) జన్నారం:- జన్నారం బిఅర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జన్నారం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలకు స్వీట్ కట్ చేసి, పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యలో ఒకరికొకరు స్వీట్ పంచి పెట్టుకుంటున్నారు. అనంతరం జన్నారం మండలంలో ఆస్పత్రిలో బ్రెడ్, పండ్లు పంచిపెట్టారు. గత ఐదు సంవత్సరాల పైబడి బిఆర్ఎస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షుడిగా పదవి నిర్వహిస్తూ పలు అభివృద్ధి పనులకు మండల అధ్యక్షుడు, ప్రభుత్వం ద్వారా నిధులు రావడానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మంచిర్యాల జిల్లా నాయకులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు రాగుల శంకర్, శెట్టిపల్లి సత్యం, లెక్కల మల్లయ్య, కాడర్ల నరసయ్య, వినయ్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, మురళి, మహేష్, కమ్రుద్దీన్, అలీ ఖాన్, జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మికంగా గుండె ఆగితే సిపిఆర్ తో పునర్జన్మ

జనసముద్రం : జూలై 27 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) డా. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్, మాజీ రాష్ట్రపతి జ్ఞాపకార్థం తేది: 27-07-2024 నాడు సిపిఆర్ ( కార్డి పాలమనరి రిససిస్టేషన్ ) డే గా గుర్తించినందున "పునర్జన్మ" పేరుతో అవగాహన కార్యక్రమాన్ని సమావేశ మందిరం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించామని డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాదికారి, పెద్దపల్లి అన్నారు. ఈ కార్యక్రమములో ఆకస్మికంగా గుండె ఆగిన వారికి సిపిఆర్ తో పునర్జన్మ ను కల్పించవచ్చని అన్నారు. ఇందులో బాగంగా డా. శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారిచే లైఫ్ సేవింగ్ టెక్నిక్ సిపిఆర్ అంటే హృదయ శ్వాస కోశ పునర్జీవనం చేయుటకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జిల్లా వ్యవసాయ శాఖ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బందికి అవగాహాన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీ ఆదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, డా. అభినయ్, యం.ఎల్.హెచ్.పి. శ్రీ యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో, శ్రీ యం. ప్రతాపరెడ్డి, శ్రీ ఉమా మహేశ్వర్, సిహెచ్.ఒలు, శ్రీ రాజేశం, ఎన్.సి.డి. కో-ఆర్డినేటర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## .ఘనంగా రాయన్న యువసేన సభ్యులు నగేష్ జన్మదిన వేడుకలు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి కథనం :- 27జులై న్యాల్కల్ :- మండలం పరిధిలో రాయన్న యువసేన సభ్యులు నగేష్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మల్గి స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి యాదవ్, రాయన్న యువసేన సభ్యులు రాకేష్, యువ నాయకులు సంజు గౌడ్, ఇస్మాల్, ఆకాష్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తు ప్రజల పైన చెరగని ముద్ర వేసి సాధారణ బదిలీలలో భాగంగా వేరే గ్రామానికి వెళ్ళుచున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ. శేఖర్ సేవలు అభినంద నీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు .ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గత ఐదు సంవత్సరాలకు పైగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసే సాధారణ బదిలీపై వెళుతున్న ఏ.శేఖర్ ని సిపిఎం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి శేఖర్ రాజకీయాల కతీతంగా గ్రామ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషించాడని అన్నారు.గ్రామంలో ఉన్న మంచినీళ్లు,డ్రైనేజీ,వీధిలైట్లు,సీసీ రోడ్లు అన్ని వార్డులలో వేయడానికి అందించడానికి మంచి కృషి చేశారని,గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి ప్రయత్నించాడని ,గ్రామాన్ని సుందరీకరణ చేయడంలో,పచ్చదనం పరిశుభ్రతగా ఉంచడానికి మంచి ప్రయత్నం చేశాడని అన్నారు.గ్రామపంచాయతీలో ఏ వ్యక్తికి పనిబడిన ఆప్యాయతగా తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో ముందు పీఠాన ఉన్నాడని తెలియజేశారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైస గ్రామాభివృద్ధికి ఖర్చు చేయడంలో తమ పాత్ర గొప్పదని శేఖర్ రాజకీయాలకు తావివ్వకుండా ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించాడని ప్రతి పంచాయతీ కార్యదర్శి కూడా శేఖర్ లాగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్,గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ,జక్కుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాన్సర్ మధుకర్ మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్



ఎల్కతుర్తి జులై 27 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన వేల్పుల మధుకర్ అనారోగ్యంతో మృతి చెందాడు మధుకర్ కు గ్రామంలో మంచి పేరు ఉంది గొప్ప డాన్సర్ గా గుర్తింపు పొందాడు మధుకర్ మృతితో జగన్నాథపురం లో విషాద ఛాయలు అలుముకున్నాయి మధుకర్ మృతికి కారణాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మధుకర్ మృతితో ఒక మంచి కళాకారుని కోల్పోయామని సతీష్ కుమార్ తెలిపారు అంతిమయాత్రలో తోటి కళాకారులు పాల్గొని మంచి మిత్రుని కోల్పోయామని శోకసముద్రంలో మునిగారు



## ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.27)జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగన్,వెంకటేష్,భగత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు నీటిని సరఫరా చేయాలి-సిపిఐ

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు నీటిని సరఫరా చేయాలని భువనగిరి పట్టణ సిపిఐ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు.భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి ఇబ్బంది ఉందని భారత్ టాకీస్ వెనకాల మీనా నగర్ నుండి పైప్ లైన్ రిపేరు చేసి హాస్పటల్ కు నీటి సరఫరా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంధమల్ల మాతయ్య,వల్లందాసు అంజయ్య,చింతల శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలు అమలు ఎప్పుడు బిజెపి నాయకులు హరీష్ .

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి:- కథనం 27జులై. ఝరసంగం:- మండలం పరిధిలో బిజెపి సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ హరీష్ పాటిల్, మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మహిళలకు నెలనెలా రూ.2,500 ఇస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చినారు. రైతుభరోసా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచారు. కళ్యాణలక్ష్మి పథకం లక్ష రూపాయలతో పాటు తులంబంగారం ఇస్తామన్నారు. మరి వాటిని ఎప్పటి నుంచి ఇస్తారో బడ్జెట్ ప్రసంగంలో చెబితే అందరూ సంతోషపడేటోళ్లు, కానీ ఇవన్నీ చెప్పకుండానే బడ్జెట్ ప్రవేశపెట్టారు అని ఆయన అన్నారు.



## వైకుంఠ రథంను ప్రారంభించిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటి 13వ వార్డు కౌన్సిలర్ కవిత నరసింహా చారి తన సొంత నిధులతో వారి యొక్క కూతురు కీర్తిశేషులు జనగాం భావన జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన వైకుంఠ రథంను ప్రారంభించిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పివి శ్యాంసుందర్ రావు.జిల్లా కేంద్రం భువనగిరిలో కీర్తిశేషులు జనగాం భావన జ్ఞాపకార్థంగా భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత నరసింహా చారి సొంత నిధులతో వైకుంఠ రథంను మున్సిపల్,భువనగిరి మండల పరిధిలోని ప్రజల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ కీర్తిశేషులు అయినటువంటి జనగాం భావన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.మూడు సంవత్సరాలు ఎంతో తపన పడి సేవ చేసిన జనగాం కవిత నరసింహచారి దంపతులకు ఉత్తమ తల్లిదండ్రులుగా గ్రహించాలని వారు పేర్కొన్నారు.ఎంత సేవ చేసిన ఫలితం దక్కలేదు కూతుర్ని కాపాడుకునే తపన కళ్ళారా చూశాను అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ మాయ దశరథ,మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు ఉమా శంకర్,భువనగిరి వడ్రంగి విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం కుటుంబ సభ్యులు,జనగాం కవిత నరసింహా చారి కుటుంబ సభ్యులు,బిజెపి నాయకులు బంధుమిత్రులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డుపై మట్టి ఉండడంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ జులై 27 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని రామ్ నగర్ మేదర్ వాడలో నిర్మించిన సిసి రోడ్డుపై మట్టి ఉండడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు.కాలనీలా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మేదరి వాడలో కొత్తగా సిసి రోడ్డును నిర్మించింది.ఆ రోడ్డు పూర్తయిన తర్వాత నీటి క్యూరింగ్ కోసం మొరం మట్టిని వేశారు.ఆ మట్టిని పూర్తిగా తొలగించకపోవడంతో వర్షాలకు బురదగా మారి వాహనాలు అదుపుతప్పుతున్నాయని, ఆ మొరం మట్టిని తొలగించాలని కాలనీవాసులు కోరారు



## నూతన తహసిల్దార్ ను సన్మానించిన మైనారిటీ కమిటీ సభ్యులు

జనసముద్రం జూలై 27:డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి బదిలీపై విచ్చేసిన తహసిల్దార్ అంబటి ఆంజనేయులును కార్యాలయంలో శనివారం స్థానిక ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ అధ్యక్షులు షేక్ ఉమర్,గౌరవ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,షేక్ ఇస్మాయిల్,షేక్ చాంద్ పాషా,మహమ్మద్ ఖయ్యూమ్, మహమ్మద్ షబ్బీర్,మహమ్మద్ యాసీన్ పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి.

### - బీసీ సంక్షేమ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతి యాదవ్.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి:- కథనం 27జులై.



న్యాల్కల్ :- మండలం పరిధిలో విలేకరుల సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్టుగొండ మారుతి యాదవ్, మాట్లాడుతూ కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్లు పెంపు కొత్త స్థానిక సంస్థలు ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23% నుండి 42%కు పెంపు, పంచాయితీలు, మున్సిపాలిటీల్లో, తెలంగాణలో సమగ్ర కులగణన జరిపిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రకటనలో తెలిపారు.



## యాదగిరిగుట్ట శ్రీ గౌతమి హై స్కూల్ లో ఘనంగా రైన్ డే వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.27)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ గౌతమ్ హై స్కూల్ శనివారం రోజున పాఠశాల కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా రైన్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం మరియు పర్యావరణ ప్రాముఖ్యతను చెట్లు పెంచడం లాంటి కార్యక్రమాల వల్ల వర్షం యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందో వర్షంతో మన జీవవైవిధ్యానికి ఉన్న సంబంధాన్ని పిల్లలు అవగాహన కల్పించారు. చెట్లను పెంచాలని పర్యావరణ కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలొ విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి పంప్ హౌస్ నీటి విడుదల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయత్రి పంప్ హౌస్ దగ్గర చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసారం పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే రైతుల యొక్క అభివృద్ధి సాధ్యమని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి కలలో పుణ్యమే నేటి ఎల్లంపల్లి ప్రాజెక్టు దీని ద్వారా గాయత్రి పంప్ హౌస్ నుండి మిడ్ మానేరు మీదుగా పంట పొలాలకు నీరు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.. దీనికిగాను కృషి చేసిన కరీంనగర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల కవితా రాజు మండలంలోని నాయకులు కొక్కెరగుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ వెల్లి చాలా మాజీ సర్పంచ్లు వీర్ల నరసింహారావు కాడ శంకర్ లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ జంకిటి చంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుగు రాజశేఖర్ గౌడ్ కర్ణం శ్రీనివాస్ బత్తిని మధు గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జ్ జవాజి అజయ్ తడగొండ లక్ష్మణ్ బీసీ సెల్ అధికార ప్రతినిధి కదారి రాయుడు వినయ్ గౌడ్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గాదె రుక్మారెడ్డీమెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 27

గాదె రుక్మరెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ముందస్తు బోనాల పండుగ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనాగోపికృష్ణ రజితమాధవ్ మరియు కమ్మగానికృష్ణమూర్తి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర పండగ గా గుర్తించడం గర్వకారణం అని తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ పండుగ అని ఈ పండగను తెలంగాణలో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు అని సమస్త గ్రామ దేవతలను అనారోగ్య ఇబ్బందుల నుండి కాపాడాలని వేడుకుంటూ పూజలు నిర్వహించి కుండలో వండిన వంటల తో మొక్కులుచెల్లిస్తారని తెలిపారు ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రఘు వీరన్న రాధిక వసీమా సురేందర్ ఉపేందర్ అర్పిత జ్యోత్స్న ప్రభావతి సరస్వతి రేణుకా సురేందర్ తతితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ హాస్టల్ కు సీసీ రోడ్డు నిర్మించాలి. పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షు బోనగిరి మధు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 27 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ పోస్ట్మెట్ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాన్ని ఉద్దేశించి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు మాట్లాడుతూ... వర్షాకాలం కావడంతో విద్యార్థులు హాస్టల్ కి వెళ్లే దారి బురదమయమై నీళ్లు ఆగి చాలా ఇబ్బందికరంగా తయారైందని దీనిని కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు ఆందోళన చేపట్టిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం మరమతులు చేకూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే స్థానిక మున్సిపాలిటీ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి విద్యార్థులు కాలినడకన వెళ్లే ఈ యొక్క దారిలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఆస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపాలిటీ అధికారులు పెరిగిన చెట్లను తొలగించాలని చుట్టూ ఉన్న డ్రైనేజీ కంపును శుభ్రపరచాలని కోరారు వర్షాకాలంలో విద్యార్థులకు అరకొర వసతులు ఉండటంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఎక్కడో మార్మూల ప్రాంతాల నుంచి వచ్చి విద్యనభ్యసించేటువంటి విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నారు హాస్టల్ లో వసతులు లేక చాలామంది విద్యార్థులు తిరిగి వారి స్వగ్రామ్ లోకి పరిస్థితి నెలకొన్నది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి హాస్టల్లో వార్డెన్లు సమయకాలం పాటించాలని హాస్టళ్లకు కేటాయించిన హెడ్ నర్సులు సమయపాలన పాటిస్తూ




విద్యార్థులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ లు చేస్తూ వారికి విష జ్వరాలు రాకుండా రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు టౌన్ అధ్యక్షుడు విజయ్ టౌన్ నాయకులు బాలకృష్ణ, తరుణ్, ప్రవీణ్, నవీన్ ప్రశాంత్ గోపి మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు..

# మహిళా చట్టాలపై వెల్లివిరిసిన న్యాయ చైతన్యం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 27 వేరు వేరు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్జీలు సీనియర్ సివిల్ జడ్జి, సురేష్- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనికఅదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతిపర్యవేక్షించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్.జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన న్యాయచైతన్య సదస్సులలో జడ్జీలు పాల్గొని మహిళా చట్టాలపై చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటగా సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబాబాద్ వారు జైల్లో ఖైదీలతో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 85 మంది ఖైదీలు పాల్గొనడం జరిగింది. ఇదే రోజు జైల్లో ఖైదీలతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన మౌనిక జైల్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జైల్ అదాలత్ లో 3 కేసులను సెట్ అప్ చేయడం జరిగింది. ఈ రోజే ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి పి మౌనికచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర గల ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు పి ఓ సి ఎస్ ఓ చట్టం, బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో దాసరి నాగేశ్వర్రావు,కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి



పాల్గొన్నారు.జిల్లా పరిషత్తు హైస్కూల్, తాళ్లపూసపల్లిలో జరిగిన మరొక న్యాయచైతన్య సదస్సులోఅదనపు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన తిరుపతి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్,మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి అయిన శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పర్యవేక్షించారు.



## కాల్వలో పడ్డ జింక పిల్లను కాపాడిన అటవీ అధికారులు.

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ జులై 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తాళ్ల పేట, అటవీ రేంజ్ తపాల్పూర్ ,సెక్షన్ అడవుల్లో శనివారం ఉదయం కాలువలో జింకపిల్ల పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో అటుగా వెళ్లిన అటవీ అధికారులు జింకను కాలువ నుంచి బయటకు తీసి కాపాడారు.జింక పిల్లను కాపాడిన సెక్షన్ ఆఫీసర్ నహిద పర్మిన్, బీట్ ఆఫీసర్ తులసిపతి, బేస్ క్యాంప్ సిబ్బంది, వీరిని జన్నారం ఎఫ్ఆర్ఓ సుష్మారావు అభినందించారు.

## రామంతపూర్ భరత్ నగర్ కాలనీలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో ఘనంగా బోనాలు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జులై 27 జనసముద్రం దినపత్రిక ఉప్పల్ ప్రతినిధి:-ఉప్పల్ మున్సిపల్ పరిధి రామంతపూర్ భరత్ నగర్ కాలనీలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో బోనాల పండుగను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని నెత్తిపై ఎత్తుకొని , విద్యార్థులు పోతురాజుల వేషం వేసుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిలయంగా బోనాలు నిర్వహించుకుంటమని బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మమతారెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## రోటర్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి పట్టణంలోని ఎన్ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి భువనగిరి రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మొహమ్మద్ హనీఫ్ మెమన్ , కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులతో మాజీ డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములుగా నిలుస్తున్న రోటరీ క్లబ్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఆయా కార్యక్రమాల్లో క్లబ్ మాజీ అధ్యక్షుడు పకీర్ కొండల్ రెడ్డి ,మాజీ గవర్నర్ తిరునగరి రంగయ్య, డిప్యూటీ గవర్నర్ సింగబోయిన నరసింహ యాదవ్, బస్టాండ్ అసిస్టెంట్ గవర్నర్ పెంపల్ల వెంకటరెడ్డి, కొత్త క్లబ్ల చైర్మన్లు ఏంపల్ల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, కుక్కలకొండ నిమ్మయ్య, సద్ది వెంకటరెడ్డి, జ్ఞాన ప్రకాష్ రెడ్డి , దిద్ది బాలాజీ, డాక్టర్ మోహన్, ఎస్పీ ఉపేంద్రరావు , జిల్లాల కొండల్రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి ,డాక్టర్ కృష్ణ చైతన్య ,డాక్టర్ కిరణ్, గుమ్ముల మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి ,జలంధర్ రెడ్డి, బుస్సా రమేష్ ,డాక్టర్ జగన్నాథ్, భువనగిరి రోటరీ క్లబ్ క్లబ్ ఫోర్ట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ డిజి స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని ఎస్ ఆర్ డిజి పాఠశాలలో అత్యంత వైభవంగా, ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల జోనల్ ఇన్చార్జి శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల జోనల్ ఇన్చార్జి శశిధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## తల్లి పార్థివ దేహాన్ని స్వచ్ఛందంగా మెడికల్ కళాశాల కు అప్పగించిన ప్రగతి నగర్ మాజీ సర్పంచ్



కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 27 ప్రగతి నగర్ వాస్తవ్యులు, ప్రగతి నగర్ మాజీ సర్పంచ్ దుబ్బాక దయాకర్ రెడ్డి, వారి సోదరి కుకునూరు సరళ మరియు ఇతర కుటుంబ సభ్యుల సమక్షంలో 26/ 7 /2024 రోజు మరణించిన వారి తల్లి గారైన దుబ్బాక వజ్రమ్మ భౌతిక కాయని స్వచ్ఛందంగా 27/7/2024న మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ బాచుపల్లి మెడికల్ కాలేజీకి డెడ్ బాడీని దానం చేశారు.మరణించిన తర్వాత దేహాన్ని కాల్చి పూడ్చడం కన్నా మెడికల్ కాలేజీలకు ఇవ్వడం వల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగపడుతుందని మమత మెడికల్ కాలేజ్ డీన్ హరికృష్ణ వైస్ ప్రిన్సిపాల్ బి, నవీన్ కుమార్ మరియు అనాటమీ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ ఆ కుటుంబ సభ్యులను అభినందించారు.



## సాయి బాబా దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

జూలై27 (జనసముద్రం న్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని శనివారం కుటుంబ సమేతంగా కలెక్టర్ నారాయణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు...ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ వారికీ ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్ర పటాన్ని అందచేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్టలా ప్రజలు నిత్యం సాయినాధుని దర్శించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు...ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీరాములు, చింతపల్లి ఎమ్మార్వో విజయకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, ఆలయ కమిటీ సభ్యులు, కుంభం పుల్లారెడ్డి, కొమిరెడ్డి వెంకటయ్య, వూరే కృష్ణయ్య, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ సదానందం, తదితరులు ఉన్నారు



## మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి ఘనంగా నివాళులర్పించారు.

కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 27

సీఎం నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు స్వర్గీయ కలాం ని ముఖ్య మంత్రి స్మరించుకున్నారు. ఒక శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో, అంతరిక్ష పరిశోధనా రంగంలో కలాం చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని సీఎం పేర్కొన్నారు. తన రచనలతోనూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు...



## బర్న్స్ టు షైన్ 2024 సేవా కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 27 శంషాబాద్ లోని ట్రైడెంట్ హాస్పటల్ లో బి ఎస్ ఎం ఎస్ ట్రస్ట్ వారు నిర్వహించిన శరీరం కాలిన వారికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీల కార్యక్రమమునకు ఫౌండర్ మండలి నిహారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉచితంగా శరీరము కాలిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయడం ఒక దైవ కార్యము లాంటిదని,ఈ సంవత్సరం -2024 జూలై 27- ఆగస్టు 30 వరకు జరుగు కార్యక్రమమునకు ఆర్థికంగా సహకరించిన టిసిఎస్ కన్సల్టెన్సీ సర్వీస్ వారికి , సేవ చేస్తున్న డాక్టర్స్ బృందమునకు మరియు ఫౌండర్ మండలి నిహారి కి అభినందనలు తెలిపారు శరీరము కాలి బాధపడుతున్న బాధితులు ఈ యొక్క అవకాశమును ఉపయోగించుకోవాలని ప్రేమ కుమార్ అన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,అనిల్ మండలి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.







## జనసేన పార్టీ నాల్గవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 27 కె.పి.హెచ్.బి 114 డివిజన్ సర్దార్ పటేల్ లో జనసైనికులు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమమును కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ కలిగినీడి ప్రసాద్ , శ్రీనివాస్ గోవింద, ఆత్మూరి మోహన్, లీల మనోహర్ , పులగం సుబ్బు ,పాదం సూర్య, దుస్స నీరజ్, బల్ల భవాని ప్రసాద్, కడియం సుబ్బు, గడ్డం వీర, పోలె బోయిన గోపి, మణి కంట , పోలె బోయిన శ్రీనివాస్ మరియు కూకట్ పల్లి జనసైనికులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 27మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పేదవారికి పండ్లు పంచివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో సి హెచ్.భాస్కర్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, జి.రవి, జగదీష్, పోశెట్టిగౌడ్, నాగేషగౌడ్, రాజుగౌడ్, మహేష్, నజీర్, జనార్ధన్, ఖలీమ్, అర్జున్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా ముఖ్యమంత్రి గారు....?? మంగంపేట దొంగల్ని... ఖజానా పందికొక్కులని... త్వరగా పట్టుకోండి అయ్యా.

**ఆ దొంగల వల్ల.. ఆ దొంగల కోసం.. మా కడుపు కొట్టద్దయ్యా... పనులు జరగక పనులు లేక ఇబ్బంది పడుతున్నామయ్యా...**

**ఏపీఎండిసి సంస్థ పైన సిబిఐ ఎంక్వయిరీ ఏసి...?? త్వరగా పరిష్కరించండి అయ్యా..**

**నెల రోజులుగా నిలిచిన బైరటీసు సరఫరా... మూత పడిన మిల్లలు... అయోమయంలో కెమికల్ ప్లాంట్లు... కోట్లలో నష్టాలు.. రోడ్డున పడ్డ వేలమంది కార్మికులు..**

**రైల్వే కోడూర్ "ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్" ... "టీడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి" ... మా ఆకలి కేకలు, మీరైనా చెప్పండి అయ్యా సీఎం గారికి... గనుల శాఖ మంత్రి కి**










అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గంలో, ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండీసీ మైనింగ్ నుంచి వచ్చే బేరైటీస్ ఖనిజం మీద ఆధారపడి నిర్మించుకున్న వందలాది మిల్లులు, అనేక కెమికల్ ఫ్యాక్టరీ లు గత కొద్దీ రోజులుగా ఖనిజ సరఫరా లేక మూతపడ్డాయి.. వీటి మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఇందులో పని చేసే వేల మంది కార్మికులు దాదాపు రోడ్డున పడ్డారని చెప్పవచ్చు. అంతే కాకుండా మిల్లులకు కెమికల్ ఫ్యాక్టరీలకు ఖనిజాన్ని సరఫరా చేయడానికి రవాణా కోసం వినియోగించే కొన్ని వందల లారీల యజమానులు ఫైనాన్స్ కింద తీసుకున్న నెలవారి %జువీ×% లు చెల్లించలేక తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. లారీ డ్రైవర్ లు మెషిన్ హెల్పర్ లు పనులు లేక జీతాలు అందక తీవ్ర పూటగడవడమే కష్టతరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన ప్రతి సారి ఇలా మంగంపేట మైనింగ్ లో కార్యకలాపాలకు అడ్డంకులు ఏర్పడుతూనే ఉన్నాయని స్థానికంగా గనుల విస్తరణకోసం ఇల్లు భూములు కోల్పోయి జీవనాధార నిమిత్తం మైనింగ్ మీద ఆధారపడి నిర్మించుకున్న మిల్లుల యజమానులు, కెమికల్ ప్లాంట్ యజమానుల బాధ వర్ణనాతీతం.ఇలా ఎందుకు జరుగుతుందో ఎవరికీ అర్థం కానీ పరిస్థితి.గతంలో ఒక మాజీ ఎంపీ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా కూడా ఇలానే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలు సరైన కారణం లేకుండానే ఖనిజ సరఫరా నిలిపివేయడం వల్ల దీని మీద ఆధారపడి నిర్మించుకున్న మిల్లు యజమానులు బ్యాంకుల దగ్గర తీసుకున్న లోన్ లు కట్టలేక కరెంటు బిల్లులు లక్షల్లో చెల్లించలేక దాదాపు 200 మిల్లులు మూతపడి బ్యాంకు వాళ్ళు స్వాధీనం చేసుకోవడమే కాకుండా షూరిటీ కింద పెట్టిన వారి ఆస్తులను కూడా వేలం వేయడం జరిగింది. అంతే కాకుండా మంగంపేట ఖనిజానికి అంతర్జాతీయ మార్కెట్ లో పోటీ ఏర్పడి డిమాండ్ తగ్గి వందల కోట్లు నష్టాలబాటలో ఏపీఎండీసీ మైనింగ్ కొన్ని సంవత్సరాలనుండి నడిచింది.అప్పట్లో దీని మీద ఆధారపడి నిర్మించుకున్న దాదాపు 200 మిల్లులు అన్ని మూతపడి వ్యాపారాలు దెబ్బ తినడమే కాకుండా వీటి మీద అనేక విమర్శలు వెల్లువెత్తాయి... దీనిని సరిదిద్దడానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మళ్ళీ అనేక తంటాలు పడాల్సి వచ్చింది. అయినా అప్పటికే జరగాల్సిన నష్టం అంతా జరిగింది. ఇపుడు కూడా ఇదే తరహాలో ఏ మాత్రం ఆలోచించకుండా ముగ్గురాయి సరఫరా నిలిపివేతపైన మిల్లు యజమానులు తమ బాధను వ్యక్తం చేస్తూ మిల్లులను నిర్మించుకొనుటకు పర్మిషన్లు ఇచ్చిన ఏపీఎండీసీ తమ మిల్లులను స్వాదీనం చేసుకుని వాటికీ నష్టపరిహారం కట్టిస్తే స్వచ్ఛదంగా గా మిల్లులను మూసివేసుకుంటామని వ్యాపారాల నుంచి తప్పుకుంటామని ఈ బాధలు పడలేమని కూడా వారిలో వారే మదనపడుతున్నారని తెలుస్తోంది. వ్యాపారాలను రాజకీయాలతో ముడిపెట్టి చూడటం ఎవరికీ మంచిది కాదు అని వీటి మీద అనేక మంది జీవితాలు ఆధారపడి ఉంటాయానే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని కూడా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.రాష్ట్రము లో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కూడా ఇలాంటి వింత అనుభవం ఎప్పుడు ఎదురుకాలేదు అని వైస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన కొత్త టెండర్లలో రేట్లు పెంచినా అంతర్జాతీయ మార్కెట్ లో మన ఖనిజానికి ఉన్న డిమాండ్ వల్ల ఎక్కడ నష్టాలు లేకుండా వ్యాపారాలు సజావుగానే కొనసాగుతూ వచ్చాయి. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏర్పడిన ఒక్క నెల నుంచి ఎలాంటి వ్యాపారాలు లేక వేల మంది రోజు వారీ కార్మికులు, ప్రొక్లైనర్ ఆపరేటర్లు, లారీ డ్రైవర్లు ఇబ్బందుల్లో పడటమే కాకుండా పూటగడవని పరిస్థితి.దీని మీద మిల్లు యజమానులు మరియు కెమికల్ ప్లాంట్ యజమానులు విజయవాడ లో ఉన్న గనుల శాఖ మంత్రిని కలిసి కూడా తమ సమస్యలను వివరించడం జరిగిందని ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల నిర్ణయం రాలేదు అని దీని మీద వెంటనే రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ గారు మరియు టీడీపీ ఇంచార్జి ముక్క రూపానంద రెడ్డి గారు చొరవ తీసుకుని సమస్యలను ప్రభుత్వంతో చర్చించి త్వరగా మిల్లులకు కెమికల్ ప్లాంట్ లకు ముగ్గురాయి సరఫరా చేసేలా ప్రభుత్వానికి వివరించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా పెంటమాంబ అమ్మవారి పండగ మహోత్సవాలు

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,జూలై27 జీవీఎంసీ 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ లోవ గ్రామ దేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి పండగ మహోత్సవాలు ఉత్సవ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ మహోత్సవాలలో తొలి రోజు శనివారం అమ్మవారి పుట్టిల్లులో కలశ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గురుమూర్తి రెడ్డి, 73,74వార్డుల కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, తిప్పల వంశీరెడ్డి, గాజువాక వర్తక సంఘ గౌరవ అధ్యక్షులు, అరుణా దియాటర్ అధినేత తిప్పల నితీష్ రెడ్డి. తిప్పల దేవన్ రెడ్డి.పాల్గొని అమ్మరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పల నాగరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షలు ఈ గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరేమన్నారు. తిప్పల వంశిరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించే ఈ పెంటమాంబ అమ్మవారి పండగ మహోత్సవం మూడు రోజులపాటు అమ్మవారి పుట్టిలులో అమ్మవారికి విశిష్ట పూజలు, కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని మూడో రోజు అమ్మవారి పుట్టిల్లు నుండి జీవీఎంసీ 76 వ వార్డు హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న అమ్మవారి ఆలయం వరకు అమ్మవారి ఘటాలతో ఊరేగింపుతో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై నాయుడు.బొడ్డు గోవింద్. లోకేష్. లారం చినబాబు. అంబటి అప్పన్న. మద్ది అప్పారావు. ఎవర్న సత్యం. సత్యనారాయణ. రామునాయుడు. కురిమి నాయుడు. కనకరాజు. గోగు నాయుడు. పాపా రావు. గండి అప్పారావు. పాల్గొన్నారు



## రాజంపేట ఆర్టీసీ బస్సులో సెల్లు పోగొట్టుకున్న ప్రయాణికుడు కుమార్

**నీతికి.. నిజాయితీకి.. మారోపేరు, కండక్టర్ "కోట సుజాత" ప్రయాణికుడికి ఫోన్ చేసి తిరిగి ఫోన్ ఇవ్వడం..**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 27 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట ఆర్టీసీ డిపోకు చెందిన%ాజూ04 2410 రాజంపేట టు తిరుపతి కి చెందిన బస్సులో తిరునామల కుమార్ అనే ప్రయాణికుడు బస్సులో తన ఫోను తాను కూర్చున్న సీటులో పోగొట్టుకోవడం జరిగినది. అతను రైల్వే కోడూరు పాత బస్టాండ్ వద్ద దిగి తాను ఇంటికి వెళ్లి తన సెల్లును చూసుకోగా బస్సులో జారిపోయిందని తెలుసుకొని డిపో దగ్గరకు వెళ్లి తన టికెట్ ను చూపించి ఈ నెంబర్ గల బస్సులో నేను రాజంపేట నుంచి కోడూరికి కి ప్రయాణించాను అందులో నా ఫోన్ పడిపోయింది అని తెలపగా అతను రాజంపేట డిపో కాల్ చేసి కండక్టర్ ఎవరో అని తెలుసుకోగా కె సుజాత స్టాఫ్ నెంబర్ ఈ 413885... ఆమె ఫోన్ నెంబర్ చెప్పడం జరిగినది. తర్వాత కండక్టర్ ఫోన్ చేయగా నేను చూడలేదు మీరు ఒక తూరి మీ ఫోన్ నెంబర్ కి రింగు ఇవ్వండి మీరు కూర్చున్న సీటు ఎక్కడ అని అడిగి తెలుసుకుని ఆ ప్రయాణికుడు అతను సెల్ ఫోన్ కి ఫోన్ చేయగా అతను కూర్చున్న సీటు కిందనే రింగ్ అవడం గమనించిన కండక్టర్ నీ సెల్లు ఉంది నేను తిరుపతికి పోయే రిటర్న్ లో సాయంత్రం 5:30 కు టోల్గేట్ దగ్గరకి వస్తే నీ సెల్లు నీకు ఇస్తాను అని చెప్పడం జరిగినది తరువాత రిటర్న్ లో మాధవరం పోడు దగ్గరికి వచ్చిన తర్వాత ప్రయాణికుడు కుమార్ కు ఫోన్ చేసి మీరు టోల్గేట్ వద్ద ఉండండి నేను నీకు సెల్ ఇచ్చి వెళ్తాము అని చెప్పడం.. చెప్పిన విధంగానే ఆ కండక్టర్ క ప్రయాణికుడు కుమార్ కి సెల్ ఫోన్ ఇవ్వడం ప్రయాణికుడు సంతోషముతో కండక్టర్ సుజాతకు థాంక్స్ చెప్పడం జరిగినది మీలాంటి నిజాయితీపరులైన కండక్టర్లు ఉన్నంతవరకు మా అటువంటి ప్రయాణికులకి ధైర్యం




ఉంటుందమ్మా అంటూ ఆనందభాష్పాలతో థాంక్స్ చెప్పడం జరిగినది.

## శ్రీ రుషి ఈఎం యూపీ స్కూల్ లో... "ఏపీజే అబ్దుల్ కలాం" వర్ధంతి ఘనంగా నిర్వహించడం

**కరస్పాండెంట్ యువరాజు...అబ్దుల్ కలాం, మన దేశానికి చేసిన టువంటి సేవలను పిల్లలకి వివరించడం జరిగినది**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం లోని

శ్రీ రిషి ఈఎం యుపి స్కూల్ ఓబులవారిపల్లె ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించడం జరిగినది కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ ఏపీజీ అబ్దుల్ కలాం 1931 వ అక్టోబర్ 15 జన్మించారు 2015 జూలై 27 ఆయన వర్ధంతి అబ్దుల్ కలాం భారత 11వ రాష్ట్రపతి శాస్త్రవేత్త అతని పూర్తి పేరు ఆవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు తిరుచురాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతి కాకముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఐ ఎస్ ఆర్ ఓ లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారు తర్వాత అనేక పదవులు అధిరోహించి 2002లో రాష్ట్రపతిగా ఎన్నికవ్వడం జరిగినది తర్వాత భారతదేశపు




అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వడం జరిగినది ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఐఐఎం సి లాంగ్ లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలాం కుప్పకూలిపోయి 2015 జూలై 27న 83 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించాడని ఆమె తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి నిర్వహించడం జరిగినది

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 28,జూలై,2024

# శోకసముద్రంగామారిన శరబన్న పాలెం గ్రామం?

## తుఫాను ప్రభావం వలన ఒక వక్తి ఏడు రోజులు అయిన ఆచూకీ లభించలేదు!!



జనసముద్రం న్యూస్ తేదీ 27,
అల్లూరి సీతారామరాజు జిల్లా :
గత అయిదు రోజుల పాటు తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పడుతున్న వర్షం వలన పి. మా కవరం కొయ్యూరు మండలం ,, శర బన్న పాలెం గ్రామవాసి రీ మెల జయ వర్ధన్ అనే ఒక వెక్తీ ఆచూకీ లభ్యం కాలేదు ఏమైందో అర్థం కాలేదు ఫోన్,, పాద రక్షలు ఒక చోట దొరకటం వలన పలు అనుమాలకు కారణాలుగా చెప్పవచ్చు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం ఈ రోజున యస్. డి. ఆర్. ఎఫ్. బృందం ద్వార ది తోడు లోకులగాంధీ ట్రస్ట్ సభ్యుల ద్వార ,,కత్తి రాళ్ల లోద్ది నుండీ పి.మా క వరం వరకూ గాలింపు చర్యలు ,, గల్లంతైవారం రోజులు గడుస్తుంది ఇప్పటికీ కనీసం మనిషి ఆచూకీ లభ్యం కాలేదని రాష్ట్ర విపత్తు బృందం 25మంది తో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గాళింపు చర్యలు చేపట్టారు. ఈ రోజు అయితే కనీసంమనిషి దొరకనిపక్షంలోనిరాశామాత్రమే మిగిలిందిగ్రామస్థులకు, ,బంధువు లకూ కుటుంబం నకు తల్లితండ్రులకు,
ఈ సహాయక చర్యలలో ది తోడు లోకుల గాంధీ ట్రస్టు సభ్యులు, అరిమెల రాజు, ట్రస్టు గౌరవ అధ్యక్షులు లోకులచంద్రకిరణ్ట్రస్ట్వైస్ఛైర్మెన్ గౌరీ నాయుడువారితో పాటు,పోలిసు సిబ్బంది,, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి:చొప్పదండి ఎస్ఐ జి.అనూష




చొప్పదండి (జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎస్సై జి అనూష మాట్లాడుతూ చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, పట్టుదలతో కష్టపడి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ అమ్మిరి శెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య మంచి విజయాలు సాధించడానికి కృషి చేస్తుందని సూచించారు.
ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం మెమోంటోలు ఇవ్వడం జరిగింది. తర్వాత విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్ వెంగల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం స్వప్న, జగన్ ఆంజనేయులు రాజేశం సతీష్ అనూష మౌనిక రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ పీజీ కాలేజ్ కు భూమి కేటాయించాలని కలెక్టర్ ను కోరిన బోడ రమేష్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రంన్యూస్ జూలై 27
లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ దేవోజి నాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి వినతి పత్రం తో పాటు కాకతీయ యూనివర్సిటీ నుండి తీసుకువచ్చిన రిక్వెస్ట్ లెటర్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో విద్యాభివృద్ధి కోసం 2013 వ సంవత్సరంలో మహబూబాద్ పట్టణానికి యూనివర్సిటీ పీజీ కాలేజ్ మంజూరు కావడం జరిగింది. అప్పుడు ఐదు కోర్సులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటివరకు నడిపిస్తున్నారు గతంలో 2017 సంవత్సరంలో కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల కోసం మహబూబాబాద్ మండలం గుమ్మనూరు శివారులోని సర్వే నెంబర్ 287లో ఏడెకరాల 30 భూమిని ప్రభుత్వం కేటాయిస్తే ఆ సమయంలోకరోనా ప్రభావం వల్ల కలెక్టర్ కేటాయించిన భూమిపై వెళ్లలేకపోవడం వలన అదే అదునుగా చూసుకుని అప్పటి భూకబ్జాదారులు పీజీ కళాశాలకు ఇచ్చిన భూములను కబ్జా చేసుకుని అమ్ముకున్నారు.
ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ యూనివర్సిటీ పీజీ కళాశాలకు 12 ఎకరాలు భూమిని కేటాయించి మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని కుక్కల నియంత్రణ కొరకు
# ఈరోజు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి వినతి పత్రం



**♦మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 27
మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఇటీవల కాలంలో కుక్కల బెడద వలన ప్రజలపై, చిన్న పిల్లలపై దాడుల వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్న దృష్ట్యా పురపాలక సంఘం తరుపు నుండి యానిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా కుక్కల పెంపుదల నియంత్రణ చేయడం జరుగుతున్నది అయినప్పటికీ తిరిగి వాటిని తీసుకువచ్చిన ప్రాంతాల్లో విడిచిపెట్టడం జరుగుతుంది కావున కుక్కల వలన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కుక్కలకు ఒక ప్రాంతంలో ఆవాసం ఏర్పాటు చేసి పట్టణంలో వేస్టేజ్ ఫుడ్ ను అందించి పట్టణం నుండి వాటిని పూర్తిగా అక్కడికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ మరియు వెటర్నరీ అధికారులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జి వెంకన్న , భూక్య శ్రీను , డౌలాగర్ శంకర్ కోడి శ్రీనివాస్ , అంబాల శివకుమార్ భూక్య రవి , తదితరులు ఉన్నారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి మృతి టిడిపి పార్టీకి తీరని లోటు

కామేపల్లి, జనసముద్రం,జూలై 27:
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి మృతి టిడిపి పార్టీకి తీరని లోటు అని టిడిపి పార్టీ జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ, కిలారు కృష్ణయ్య లు అన్నారు. కృష్ణమూర్తి అకాల మృతి పట్ల కామేపల్లి తెలుగుదేశం పార్టీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. కృష్ణమూర్తి తెలుగుదేశం పార్టీలో క్రియశీలకంగా పనిచేసి ఎంతోమంది పేద ప్రజల సమస్యల కోసం పోరాటం చేసి వాటి సాధన చేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు మండల అధ్యక్షులు అజ్మీర హరి, మండల నాయకులు తుమ్మలపల్లి వీరయ్య, ములకలపల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల రామకృష్ణ, సంతాపం వ్యక్తం చేశారు.

# స్నేహితురాలని ఇంటికొస్తే.. గంజాయి తాగించి భర్తతో...!! అత్యాచారం చేయించిన.. లా విద్యార్థిని...
## పద్మావతి కాలేజీలో "లా" చదువుతున్న.. విద్యార్థినికి జరిగిన ఘటన...



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ జూలై 27 జనసముద్రం న్యూస్
తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణంలోని లా విద్యార్థినిని మత్తులో దించిన దంపతులు భర్త అరాచకానికి పాల్పడుతుంటే భార్య సహకారం చేసి
వీడియోలు, ఫొటోలు తీసి బ్లాక్మెయిల్ చేయడం నిందితులు ఇద్దరూ న్యాయ విద్య అభ్యసిస్తున్న వారే బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కటకటాల్లోకి
స్నేహితురాలని నమ్మి ఇంటికొచ్చిన యువతికి గంజాయిని అలవాటు చేయడమే కాక, భర్త అఘాయిత్యానికి పాల్పడుతుంటే సహకరించింది. ఆపైఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేసింది. బాధితురాలు,నిందితులు ఇద్దరూ కూడా న్యాయవిద్య అభ్యసిస్తుండడంగమనార్హం.తిరుపతి జిల్లాలో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది.
పోలీసుల కథనం ప్రకారం కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన యువతి (22) నాలుగేళ్ల క్రితం తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ కోర్సులో చేరింది. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న క్రమంలో పుదిపట్లలో ఉండే సహచర విద్యార్థిని సదాశివం ప్రణవకృష్ణ (35)తో పరిచయం ఏర్పడింది. దీంతో తరచూ ఆమె ఇంటికి వెళ్లి వచ్చేది. ఈ క్రమంలో ప్రణవకృష్ణ భర్త కృష్ణ కిశోర్తోనూ బాధితురాలికి పరిచయం ఏర్పడింది. అతడు ఎస్వీయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్బీ చివరి సంవత్సరం చదువుతున్నాడు.గంజాయికి బానిసలైన ప్రణవకృష్ణ, ఆమె భర్త కృష్ణకిశోర్ ఇద్దరూ తమ ఇంటికి వచ్చే యువతికి కూడా దానిని అలవాటు చేశారు. ఆమె ఆ మత్తులో ఉండగా కృష్ణ కిశోర్ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ దృశ్యాలను ప్రణవకృష్ణ తన ఫోన్లో వీడియో తీసింది. వాటితో బాధితురాలిని బ్లాక్మెయిల్ చేస్తూ బంగారం నగలు లాక్కున్నారు. అక్కడితో ఆగక ఆ ఫొటోలు, వీడియోలను బాధిత యువతి సోదరుడు, ఆమెకు కాబోయే భర్తకు పంపి డబ్బులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులైన దంపతులిద్దరినీ అరెస్ట్ చేశారు. వారిద్దరినీ అధికారులు యూనివర్సిటీల నుంచి సస్పెండ్ చేశారు.

# నా బంగారుతల్లి లఘుచిత్రాన్ని విడుదల చేసిన మధిర పట్టణ టౌన్ యస్ ఐ మగవారితో
# సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి:టౌన్ ఎస్ఐ సంధ్య




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 27,
ప్రస్తుతంసమాజంలోఅమ్మాయిలపైజరుగుతున్నటువంటి అత్యాచారాలు,అఘాయిత్యాలు సమాజంలో అబ్బాయిల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలు మరియు కుటుంబంలో లింగ వివక్షత గురించి తండ్రీకూతుర్లమధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు గురించి రూపొందించిన లఘు చిత్రం "నా బంగారు తల్లి" ఈ చిత్రాన్ని దెందుకూరు గ్రామానికి చెందిన ధర్మ పగిడిపల్లి అనే యువకుడు దర్శకత్వం వహించి రూపొందించాడుఈలఘుచిత్రానికిలిగణేష్ఫోటోగ్రఫీలి నిర్వహించాడు తల్లిదండ్రులు ఆడపిల్లలను భారంగా భావించకూడదని , ఆడపిల్లలకు స్వేచ్ఛా స్వాతంత్రాలు ఇవ్వాలని, మగవాళ్ళతో సమానంగా పెంచాలని , ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా బిల్లు ప్రవేశపెట్టి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నా కోరారు జరుగుతూనే ఉన్నాయని ప్రతి మహిళ ధైర్యంగా ఉండి ఎటువంటి సమస్యలుగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండాలని, ఆడపిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలని బాల్య వివాహాలు అరికట్టంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భారత బాల్య వివాహ చట్టం ప్రకారం దేశంలో బాల్య వివాహాలకు చట్టపరమైన గుర్తింపు లేదనే విషయం దేశంలో చాలామందికి తెలిసిన బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని
ప్రజల్లో చైతన్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆడపిల్లల మీద చులకన భావం మారటం లేదని వాటిని అరికట్టడానికి ఇటువంటిషార్ట్ఫిలిమ్స్ద్వారా ప్రజలు చైతన్యవంతులు కావాలని మధిర పట్టణ టౌన్ ఎస్ఐ సంధ్య తెలుపుతూచిత్రబృందానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ సమాజానికి మంచి మెసేజ్ ను ఇచ్చే షార్ట్ ఫిలిమ్స్ తీయాలని వారిని అభినందించారు.

# మహిళా శక్తి కార్యక్రమం

**మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**






చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తేదీ: 27.07.2024 శనివారం రోజున నవభారతి మండల సమాఖ్య ఐకెపి చొప్పదండి కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి గారు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మేడం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల్లో పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, ఎంటర్ప్రైజెస్ పుట్టగొడుగుల పెంపకం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ అదనపు అధికారి సునీత మండల ఎమ్మార్వో ఎంపీడీవో జిల్లా స్థాయి డీపీయం, ఐకెపి ఎపిఎం నర్మద, మండల స్థాయి సిబ్బంది మరియు గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏలు హాజరు కావడం జరిగింది

# ప్రజాపాలనకు వస్తున్న ఆదరణ చూడలేక హరీష్ రావు మాటలు-
# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



జన సముద్రం జిల్లా ప్రతినిధి:
అసెంబ్లీ లో హరిష్ రావు బడ్జెట్ పై ప్రజలను తప్పుద్రోవ పట్టించే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఆ మాటలను తిప్పికొట్టారు.
ఈసందర్భంగాబీర్లఐలయ్యఅసెంబ్లీ లో మాట్లాడుతూ. పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేసిన వాగ్దానాలు మరిచిపోయి పరిపాలన చేసిన మీరు ప్రజాపాలనపై,మంత్రులపైహరీష్ రావు మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందన్నారు.
హరీష్రావుమాట్లాడినమాటలువెనక్కితీసుకోవలన్నారు .మీరు దళితుడిని సీఎం ని చేస్తా అని చెప్పి చేయలేదన్నారు,డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తాఅనిచెప్పి ఇవ్వలేదన్నారు.రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు, మూడు ఎకరాల భూమి అని చెప్పి ఇవ్వలేదన్నారు. కానీ ఈ ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీ ల అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక తెలంగాణ రాష్ట్ర మహిళల,ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి హరీష్ రావు మండుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడలేని ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ పడుకున్నాడని ప్రశ్నించారు.గ్రామంలో రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఆగం చేశారన్నారు.వీఆర్ ఓ,వీఆర్ ఏ వ్యవస్థను పూర్తిగా ఆగం చేసారని మండిపడ్డారు, ధరణి పేరుతో అనేక సమస్యలు తీసుకొనివచ్చారని తెలిపారు.చీల్చిచెండాడుతాఅన్నమాజీసీఎంప్రతిపక్ష నాయకుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.
100సమస్యలతో ప్రజలు మా వద్దకు వస్తే అందులో సుమారు90సమస్యలుధరణితోవచ్చినసమస్యలెన్నారు .ప్రజాపాలన వచ్చిన తర్వాత రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన మీరు ఈరోజు బడ్జెట్ గురించి మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్




మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 27
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మరియు స్టేషన్ కిష్టాపురం కి చెందిన లివృక్షాల పూర్ణానంద(లేట్) భార్య వృక్షాల లీలా కుమారి హైదరాబాద్ లోనీ ఈఎస్ఐ హాస్పటల్లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి లీలా కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్... అదేవిధంగా కేసముద్రం స్టేషన్ పాషా టైలర్ షాప్ యజమాని పాష తండ్రి నబీబ్ సాబ్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి ఆర్డీవో దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులైన మృతుడి భార్య అఫ్జల్ బి కుమారులు పాష,రఫీ,అక్బర్, సైదులు మనవలు సాజిద్ భాష లను పరమశించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, మాజీ వార్డు సభ్యులు వనపర్తి లలిత,అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ వాడ.. నీది ఆ వాడ.. నాది.

## ఆ "దొర" (పటేల్) మరణిస్తే ఈ రోజు "చావు బొంద"తవ్వడం నా వంతు.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 27 జూలై
భారతదేశంలో ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలు ఇంకా గ్రామాలలో కొనసాగుతూనే ఉన్నాయని అటువంటి సాంప్రదాయాలకు స్వస్తి పలికి ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు,డిజిటల్ రంగాల వైపు,దృష్టి కేంద్రీకరించాలని బహుజన మేధావులు, సామాజిక విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.
భారతదేశానికి పల్లెటూళ్ళే పట్టుకొమ్మలు అనేది జగమెరిగిన సత్యం. ఆది మానవుడి నుండి ఆధునిక సాంకేతిక యుగం వరకు గ్రామాలలో ఇంకను వంతులవారీగాపెత్తనాలు కొనసాగుతూనే ఉన్నాయి. అట్టిసాంప్రదాయలకుస్వస్తి పలికి చదువు,సంస్కారం, విలువలు పెంపొందించుకునే దిశగా యువత పయనించాలి.
గ్రామాలలో ఒక దొర, దొర కుటుంబంలోని వ్యక్తి, పటేల్ చనిపోయినట్లయితే ఈరోజు "చావుబొంద" తవ్వడం నా వంతు అంటూ.. గంతులు వేస్తూ ముందుకు దూసుకు వెళుతున్నారు.
పెద్దమనిషి ముసుగులో తమ పిల్లల చదువులపై దృష్టి కేంద్రీకరించకుండా.. వారి భవిష్యత్తును తీర్చిదిద్దలేక విఫలమవుతున్నారు.
నేటి యువత కనువిప్పు కలిగి ఉన్నత చదువులకై కళాశాలల వైపు గంతులు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.
కుల కట్టుబాట్లు ఇంకా కొనసాగిస్తున్నారనే ఆవేదనను వెల్లడిస్తున్నారు. దొర వేసే "ఎర" (ఆహారం-సీస) కు తలొగ్గి "చావు బొంద" తవ్వేందుకు పోటీ పడుతూ సంసిద్ధత వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు మంచి రాచబాటలు నిర్మించుకోవాలి. పలకపైనేర్చుకునేఅక్షరాలేధనరాశులుగామార్చుకోవాలి. ఇటువంటి వ్యవస్థను పునరుద్ధరణ చేయాలి.
జాతిని జాగృతం చేయడానికి చదువు ఒక్కటే మార్గం. చదువుతోనేభవిష్యత్తుమలుపు తిరుగుతుంది. చదువుతోనేసంస్కారం, విలువలు పెంపొందుతాయి. ఇదిఆయాగ్రామాలలోయువతతోనే సాధ్యపడుతుంది. యువత పెడదారిన పడకుండా చదువుపై పట్టు తో "పట్టభద్రులు" కావాలని బహుజన ఉద్యమకారులు, మేధావివర్గాలు,సామాజికవిశ్లేషకులు కోరుతున్నారు.

# సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి -కలెక్టర్ బాదావత్ సంతోష్

వెల్దండ, జూలై, 28(జనసముద్రం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్బాదావత్సంతోష్అధికారులను ఆదేశించారు.
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 28వ తేదీన కల్వకుర్తి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రారంభం, కల్వకుర్తిలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కలో జరగనున్న బహిరంగ సభ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులకు అప్పగించిన విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.
శనివారం కల్వకుర్తి తాహసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎం పర్యటన, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.
ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా తలెత్తరాదని సూచించారు.
హెలిప్యాడ్ ప్రదేశం లో విధులు నిర్వహించే అధికారి పూర్తి సమన్వయ అధికారిగా ఉంటారన్నారు.



ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు ప్రయాణించే వెంబడి అవసరమైన బారికేడ్లను ఆర్అండ్‌బీ అధికారులు, శానిటేషన్, పచ్చదనం, బయో టాయిలెట్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చూసుకోవాలన్నారు.
కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహ ప్రారంభం, బహిరంగ సభ స్థలం వద్ద నిధులు నిర్వహించే అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.
ఎలాంటిసమన్వయ లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఏ అధికారికి ఎక్కడ ఏ బాధ్యతలు అప్పగించారో ఆ అధికారి ఆ బాధ్యతల్లో పూర్తిస్థాయి నిమగ్నమై ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.
ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వర్తించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.
అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్లో ఎలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.
అంతకుముందు కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లు, బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పి భరత్, కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# రిలయన్స్ మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి. జూలై27
గ్రామం నల్లజర్ల రిలయన్స్ మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరియు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు మరియు నాయకుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ రిలయన్స్ మార్ట్ ప్రజలకి అందుబాటులో నల్లజర్ల గ్రామంలో ఉండటం సంతోషం అలాగే ఇక్కడ నాణ్యత మైన సరుకు ప్రజలకి అందించాలని చుట్టుపక్కల గ్రామస్తులు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేసే ప్రతి ఒక్కరికి కూడా నాణ్యత మంచి సరుకు అందించాలన్నారు
ఎక్స్పర్ట్ అయిన తేదీ కూడా ఎప్పుడు కప్పుడు గమనించాలి , అలాగే నాణ్యమైన సరుకు ప్రజలు అందించాలని కోరారు.

# తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి



జనసముద్రం న్యూస్ తిరుపతి :జులై 27
తిరుమల తిరుపతి దేవ స్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని వేదపండి తుల ఆశీర్వచనం పొందారు.
అనంతరం ఆయన మాట్లా డుతూ..
అన్నివిభాగాలఅధికారుల సమన్వయంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.
సామాన్య భక్తులకు వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.
వేంకటేశ్వరుని ఆశీస్సులతో టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెంకయ్య చెప్పారు.
తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు.

# మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన నోడల్ ఆఫీసర్స్ & శానిటేషన్ సెక్రెటరీస్ సమావేశం



జనసముద్రంన్యూస్, జులై 27,
పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం.
మాచర్ల పురపాలక సంఘ కార్యాలయం లో కమీషనర్ వెంకటదాసు ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్స్ మరియు శానిటేషన్ సెక్రటరీస్ కీ వీక్లీ మీటింగ్ శనివారం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సమావేశంలో భాగంగా మాచర్ల పట్టణంలో పారిశుధ్య పనులు గురించి విధివిధానాలు మరియు పారిశుధ్య కార్మికులు పని తీరు అడిగి తెలుసుకొని తగు సూచనలు తెలియజేసి "క్లీన్ మాచర్ల – గ్రీన్ మాచర్ల" గా మునిసిపల్ ఆఫీస్ కీ మంచి పేరు తీసుకోని రావాలి అని కమీషనర్ తెలియజేయటం జరిగింది.

# పేద విద్యార్థులకు, వికలాంగులకు ఉచిత బస్ పాస్ కొరకు విరాళం అందించిన పి.ఎస్.ఆర్ ఆంజనేయులు-మీనాక్షి కంటి ఆసుపత్రి యాజమాన్యం



జనసముద్రంన్యూస్, జులై 27,
పల్నాడు జిల్లా, మాచర్ల.
పీ.ఎస్.ఆర్.ఆంజనేయులు – మీనాక్షి కంటి ఆసుపత్రి మాచర్ల వారు పేద విద్యార్థుల మరియు వికలాంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ కొరకు రూ.15000/– విరాళంగా ఏపిఎస్ఆర్టీసి మాచర్ల డిపో వారికి చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ యస్. మురహరిరావు,డైరెక్టర్లు సి.నరసింహారావు , కె.శ్రీనివాసరావు , యం.లక్ష్మీనారాయణ , యస్.గోపిరెడ్డి, ఆర్టీసీ సూపర్ వైజర్ లాలూ నాయక్ పాల్గొన్నారని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు సూపర్ వైజర్ లాలూ నాయక్ 7382895100 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించగలరు.

# బుట్టాయగూడెం పోలీసువారి హెచ్చరిక

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 27
బుట్టాయిగూడెం మండలంలో భారీగా కురిసిన వర్షాలకు బుట్టాయిగూడెం మండలం కామవరం అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ ఆలయానికి వెళ్లే రహదారులు వరద ఉధృతి బీభత్సానికి పూర్తిగా పాడైపోయాయి ఆలయ కమిటీ వారు ఆ రహదారులకు మరమ్మత్తులు చేస్తున్నారు ఇంకా వర్షం పడుతున్న కారణంగా కొండవాగులు పొంగే అవకాశం ఉంది ఇటువంటి విపత్కర ప్రమాదకర పరిస్థితులలో ఆలయ దర్శనానికి వెళ్లడం మంచిది కాదని భావించి ఆదివారం భక్తులు ఎవరు గుబ్బల మంగమ్మ ఆలయ దర్శనానికి వెళ్ళవద్దని పోలవరం డి ఎస్ పి సురేష్ కుమార్ రెడ్డి,జీలుగుమిల్లి సిఐ క్రాంతి కుమార్ సూచన మేరకు బుట్టాయిగూడెం ఎస్సై వెంకన్న తెలియచేస్తున్నారు . ఈ మేరకు ఆలయనికి వెళ్లే రహదారిలో ఉన్న రెండు గేట్లను మూసి వేసినట్లు తెలియజేశారు.

# శిథిలావస్థకు చేరుకున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్

జన్నారం మండల రిపోర్టర్
జనసముద్రం న్యూస్ జులై 27
మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లేక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జన్నారం పట్టణం నాలుగు జిల్లాలకు వెళ్లే ప్రధాన సరిహద్దులో ఉంది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజాప్రతినిధులుఅధికారులతాకిడి ఎక్కువగా ఉంటుంది. జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామ సమీపంలో ఉన్న గెస్ట్ హౌస్ శిథిలమైంది ప్రభుత్వం స్పందించి




జన్నారం పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వెంటనేఏర్పాటుచేయాలనిమండలప్రజలు కోరుతున్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – ఎంపీఓ వెంకటేశ్వరరావు



జనసముద్రం న్యూస్,పినపాక,జులై 27.
గోదావరి వరద మూడో ప్రమాద హెచ్చరికకు చేరువుగా ఉండడంతో వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం టీ కొత్తగూడెం, సింగిరెడ్డిపల్లి, జానంపేట ,రాయిగూడెం, ఎల్జిరెడ్డిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువత, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సహకారం అందించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నట్లు తెలియజేశారు.
పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు వచ్చి సహకరించాలనికోరారు. ఈకార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయ తీసిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పృథ్వీరాజ్ కి ఘనంగా సన్మానం చేయడం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 27
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో పి ఆర్ టి యు టి ఎస్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో గత15సంవత్సరములుగాఉపాధ్యాయునిఉపాధ్యాయులకు విశిష్ట సేవలు అందించి మొన్న జరిగిన ప్రమోషన్ లో భాగంగా జయ్యారం ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు ఎన్ పృథ్వీరాజ్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిసతీష్ రెడ్డిపాల్గొని వారి సేవలను కొనియాడారు అదే విధంగా ఉపాధ్యాయ సమస్యల్లో భాగంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేపట్టాలని మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం



జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రధాన కార్యదర్శి మోహన్నాయ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాయత్రి మేడం సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్ నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబంలో జన్మించి అంచలంచెలు రాష్ట్రపతిగా ఎదిగిన ఏ.పీ.జే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం




జనసముద్రంన్యూస్, జూలై 27, పల్నాడు జిల్లా, మాచర్ల.
మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో, గ్రంథాలయం ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన, మాచర్ల పట్టణ ఎస్సై గోపాల్ , మరియు అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి, పట్టణ తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు పఠాన్ బాబు ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గోపాల్ మాట్లాడుతూ, అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించి అంచలంచెలు రాష్ట్రపతిగా ఎదిగారని, అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, నేరేటి వీరస్వామి యాదవ్, పఠాన్ బాబు ఖాన్, లయన్స్ క్లబ్ చెన్నకేశవరావు, అల్లం కోటి రెడ్డి, చాకలి ఐలమ్మ , సేవాసమితి అధ్యక్షులు మాన్యం పాండురంగారావు, వికలాంగుల సంఘం నాయకులు అంజి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఈ కార్యక్రమంలో కొంతమంది వృద్ధులకు. వికలాంగులకు, పాలు పండ్లు పంపిణీ చేశారు.

# నేడు గుమ్మళ్ళదొడ్డి వేగుళ్ళమ్మ జాతర

గోకవరం జనసముద్రం న్యూస్ జులై 27
గుమ్మళ్ళదొడ్డిలో గ్రామ దేవత వేగుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించనున్నారు. అమ్మవారి జాతరలో భాగంగా గత మూడు రోజులుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం గ్రామంలోని మహిళలంతా అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ఆడపడుచులు ఉదయం అమ్మవారి ఆలయం వద్ద నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, అనంతరం అమ్మవారికి సమర్పించారు. బోనాల జాతరలో బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా




నిలిచింది.
అనంతరం అమ్మవారి ఆలయం వద్ద మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు.

# రాజానగరం పంచాయతీ సర్పంచ్ గా జక్కా రమేష్ నియామకం



జనసముద్రంన్యూస్, జులై 27,
పల్నాడు జిల్లా, మాచెర్ల నియోజకవర్గం, దుర్గి.
దుర్గి మండలంలోని రాజానగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గౌరవ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆశీస్సులు తో జక్కా రమేష్ తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజానగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ షేక్ వలి, టిడిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పంచాయతీ సెక్రెటరీ షేక్ మునీర్ మౌలాలి , సచివాలయం స్టాఫ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram